# పరస్త్రీ

[బుల్లికథ]

మాఆఫీసులో చిన్నఉద్యోగం కాళీపడింది. కొండలరావు జబ్బుచేసి మంచాన పడ్డాడు. ఒక నెలరోజుదాకా లేచే ఆశ లేదని డాక్టరు చెబితే అతనికిబదులు పని చెయ్యటానికి సుబ్రహ్మణ్యం అనేఅతను గుంటూరునించి భార్యాసమేతంగా దిగాడు. నెలరోజులభాగ్యానికి కాపరం దేనికో? ఇక్కడ సంపాయించే నాలుగుడబ్బులూ రైలుచార్జీక్రిందధారపొయ్యటానికికాకపోతే!

సుబ్రహ్మణ్యం ఆఫీసుకుసమీపంలోనే ఒకపదిరూపాయల భాగం అద్దెకు తీసుకుని అందులో కాపరం పెట్టాడు. సుబ్రహ్మణ్యంభార్య చాలా అందగత్తె. పరాయివాళ్లతోకూడా కలుపుగోలుగా మాట్లాడుతుంది. మా ఆఫీసులో చాలా మందిమి సుబ్రహ్మణ్యగారింటికి వెళ్లి కాసేపుకూర్చుని వస్తూ ఉండేవాళ్లం.

నెలరోజు లెంతలోకి అయి పోతై? సుబ్రహ్మణ్యం ఉద్యోగం పూర్తికావచ్చింది. కాని కొండలరావింకా కోలుకోలేదు. అయితే, సుబ్రహ్మణ్యం మాత్రం నెలపూర్తికాగానే భార్యనుకాస్తా పంపించేసి హోటలుభోజనం ప్రారంభించాడు.

ఇంతలో కొండలరావు కాస్తా గుటుక్కు మన్నాడు. సుబ్రహ్మణ్యానికి నౌఖరీ ఖాయపడ్డది.

“నీభార్యనుమళ్లా ఎప్పుడు తెస్తావోయ్?” అని సుబ్రహ్మణ్యాన్ని ఆఫీసుపాతీ అడిగాం.

'తెస్తాను తొందరేం?' 'అసలు తీసుకునే రాను!' 'ఉత్తరం రాద్దామని చూస్తున్నాను!' 'ఎవతెనన్నా పెట్టుకుని ఓ నెల కాలక్షేపంచేసి తర్వాత తెద్దామనుకుంటున్నాను!' ఈవిధంగా ఒకడికి చెప్పినట్లు మరొకడికి చెప్పకుండా సమాధానాలు చెప్పాడు సుబ్రహ్మణ్యం.

మా ఇఫీసులోనే పనిచేసే భగవాన్లుకూడా ప్రస్తుతం సుబ్రహ్మణ్యంఇంట్లోనేచేరినట్టు తెలిసింది. ఇంకేం? ఈఇద్దరూ కలిసి ఎవతెనో పెట్టబోతున్నారని పుకారుపడింది.

"నాభార్యా ఎల్లుండివస్తుంది;" అన్నాడుసుబ్రహ్మణ్యం.

"భగవాన్లు?" అన్నాం.

"వాడూమాఇంట్లోనేఉంటాడు" అన్నాడుసుబ్రహ్మణ్యం.

ఆరోజే ఎవరో వెళ్లి సుబ్రహ్మణ్యం ఇంటివాళ్లతో ఊదొచ్చారు—ఇంటోఉన్న ఇద్దరూ ఎవతెనో తెచ్చిపెట్టబోతున్నారు గనక తక్షణం వాళ్ళని వెళ్ళగొట్టమని.

ఇంటివాడు సుబ్రహ్మణ్యానికీ భగవాన్లకీ నోటీసిచ్చాడు.

"రెండోనెల ఆఖరయిందాకా లేవను, నువ్వు ప్రీవీకౌన్సిలుకుపోయినాసరే!" అన్నాడు సుబ్రహ్మణ్యం.

త్వరలోనే ఆముండ వచ్చింది—వట్టి పాపిష్టి మొహమూ అదీనూ! దాన్ని చూస్తేనే మాకందరికీ రోతపుట్టింది. చక్కని భార్యానుపెట్టుకుని వీడి కిదేంపాడ్వేశ్యకాలమా అని నేను అనుకున్నాను.

ఆమనిషి వచ్చినతరవాత ఒకపూట ఉండి. భగవాన్లుకూడా ఆ ఇల్లువదిలి వేరేగదిచూసుకున్నాడు, బుద్ధిమంతుడు.

ఇంతలో ఒకనాడు మాఆఫీసుకొక పెద్దమనిషివచ్చాడు—

"సుబ్రహ్మణ్యం ఉన్నాడా?" అంటూ. మేమడిగిన మీదట ఆయన సుబ్రహ్మణ్యం పినమామగారని తెలిసింది.

"ఇంకా సుబ్రహ్మణ్యం రాలేదు. వచ్చే వేళఅయింది... సరేగాని మీ పిన్నల్లుడు ఎవతెనో పెట్టుకుని ఉంటున్నాడు. పెద్దవారు మీరన్నా చెప్పరాదా?" అని నే నన్నాను.

"ఎవతెనో పెట్టుకుని ఉండటమేమిటి, నీ మొహం! అది వాడి పెళ్లామే! నేనిప్పుడేగా వాడింటికి వెళ్లి వస్తున్నదీ? వాడింటోనూ లేడు; ఏమైనాడో..." అని గొనుక్కుంటూ ఆ పెద్ద మనిషి వెళ్లిపోయినాడు.

---

## రెండో పెళ్లి

[గల్పిక]

157533

శాపాచలంగారు ముప్పైతొమ్మిదో ఏట పదేళ్ల పిల్లని రెండో పెళ్లి చేసుకున్నాడు. ముప్పైతొమ్మిదేళ్లవాడికి పెళ్లాం అవసరమనేది శాపాచలంగారంగీకరించాడు గాని తనకన్న ఇరవైతొమ్మిదేళ్లు చిన్నదైన పెళ్ళాం ఆయనకు తృప్తికరంగా లేదు. తనకు ముప్పైపళ్లకన్య ఎట్లా దొరుకుతుందీ? దొరికితే మటుకు పెళ్లాడితే నలుగురూ ఏమంటారు? పోనీ. పెళ్లి చేసుకోకుండా ఉందామూ అంటే ఇతర విషయాలట్లా ఉంచి తనకిన్ని నీళ్లు వదలటానికన్నా లేరే!

తీరా పెళ్లిఅయింతరవాత ఆలోచిస్తే నలుగురూ బలవంతాన తన పెళ్ళి చేసినట్టుగా తోచిందాయనకు.

TL
035,3NKR,K
35N45